## 12

## మూల వాక్యము: మార్కు 14:22-26

# ప్రార్థనలు, పాటలు, మరియు లేఖనములు

ప్రభువు రాత్రి భోజనమునకు ముందు సంఘ సభ్యులు పాటలు, లేఖనములు మరియు వ్యాఖ్యానము చేయుటకు వారి సొంత వివేకమును దేవుని అభీష్ట పరిమాణమును దాటకుండా ఉన్నంతవరకు ఉపయోగించుకొనవచ్చును. ప్రభువు రాత్రి భోజనమును సన్నాహము చేయుటకు వీటిని ఉపయోగించుటకు సంబంధించి బైబిల్ ఏ వివరణను ఇవ్వలేదు. వాటిని జాగ్రత్తగా విచారించినట్లైతే మరియు ఎన్నిక చేసినట్లైతే, ప్రభువు మరణమును జ్ఞాపకము చేసుకొనుట చాలా సంపూర్ణముగా పాల్గొనినవారు ఏకగ్రత వహించుటకు అవి సహాయపడగలవు.

బల్లను ఎవరు నడిపిస్తారో ప్రభువు రాత్రి భోజనపు ఏర్పాట్లు సరిగా చేసుకొనుటకు చాలినంత సమయం ఇవ్వాలి. పరిచర్య ప్రాముఖ్యత మరియు భారపు కారణమున ప్రతి విషయం జాగ్రత్తగా విచారించాలి మరియు ముందుగా సిద్ధము చేసుకోవాలి. ఒక ఉపదేశకుడు ఒక సందేశమును ఇచ్చుటకు చివరి నిమిషము వరకు నేర్చుకుంటూ ఉండకూడదు.

### ప్రార్థనలు

యేసు అపొస్తలులకు రొట్టెను వడ్డించుటకు ముందు కృతజ్ఞతను అర్పించు ప్రార్థన చేశాడు మరియు మరొక ప్రార్థనను ద్రాక్షారసము అందించుటకు ముందు చేశాడు (మత్తయి 26:26, 27; 1 కొరింథీయులకు 11:23–25). ఇది ప్రభువు బల్లను నడిపించు వారికి ఒకే ఉదాహరణగా సహాయపడాలి. లేఖనము ఆయన ప్రార్థనలో ఖచ్చితంగా ప్రయోగించిన మాటలు తెలుపవు, కానీ ఆయన చెప్పిన ప్రార్థన మాదిరి మనము తెలుసుకుంటాము. ఆయన రొట్టెను “దీవించుటను” మనం చదువుతాము (మత్తయి 26:26; మార్కు 14:22). మరియు పాత్రను దీవించును (1 కొరింథీయులకు 10:16). మరియు ఆయన రొట్టెకు (లూకా 22:19) మరియు పాత్రకు కృతజ్ఞతలు తెలిపెను (మత్తయి 26:27; మార్కు 14:23; లూకా 22:17).

“కృతజ్ఞతలు” మరియు “దీవించు” పదాలు పరస్పరము మార్చి ఉపయోగించబడ్డాయి. ఈ సందర్భములో “దీవించు” అనునది “ఆచారకర్మల వలన పరిశుద్ధునిగా చేయును” అని అర్థము కాదు, దానికంటె మేలుగా, “దేవుడు చూపిన కృపకు కృతజ్ఞతను తెలుపుట” అని మనము రొట్టెను మరియు గిన్నెను దీవించము, అది యేసు మరణము ద్వారా దీవించబడెను. మన పాపముల క్షమాపణ కొరకు యేసు ఆయన శరీరము మరియు రక్తమును ప్రేమతో అర్పించినందుకు దేవునికి ప్రార్థన కృతజ్ఞతగలదై యుండాలి.

### పాటలు

ప్రభువు రాత్రి భోజనము కొరకు పాటలో పాల్గొన్నవారు యేసుమీద ఆయన బలిమీదను ఏకాగ్రతకు సహాయపడవలెను. కొన్ని సంఘాలు ప్రతి ప్రభువు రాత్రి భోజన పరిచర్యకు

ముందుగా ఒకటి లేక రెండు అవే పాటలు పాడుతారు. ఇది వారికి చాలా సాధారణమైపోతుంది మరియు బాగా తెలిసినవై ఆలోచించకుండా పాడుతారు, అర్థరహితమైపోతూ మనః పూర్తియైన వ్యక్తీకరణ ఉండదు. ఎక్కువ పాటల పుస్తకాలలో సందర్భానికి తగినట్లు గుర్తించే విధముగా పాటలు విషయ సూచికగా ఉంటాయి. ఇవి గాక, కొందరు క్రీస్తు మరణము మరియు బాధకు సంబంధించిన ఒకటి లేదా రెండు వాక్యాలతో ఉపయోగిస్తారు.

### లేఖనములు

ప్రభువు రాత్రి భోజనమునకు ఎన్నుకునే లేఖనములు ఎల్లప్పుడు రెండు లేక మూడు ఒకేవిధముగా ఉండకూడదు. లేఖనము యొక్క ఒక భాగము చదువుచున్నప్పుడు లేదా కొన్ని చిన్న వేరువేరు వాక్య భాగములు సహాయ పడవచ్చును.

ప్రభువు రాత్రి భోజనమును ప్రవేశపెట్టుటకు ఎవరైనా లేఖనము చదివేందుకు సహాయపడుటకు సరియైన వాక్యములు క్రింద ఇవ్వబడినవి, ప్రతిదానిలో ఒక మూల ఆలోచన లేదా మూల వాక్యభాగము ఇవ్వబడెను. కొన్నిసార్లు పాత నిబంధన భాగములు అనుగుణమైన క్రొత్త నిబంధన రిఫెరన్స్‌లను అనుసరించాయి.

### సారాంశము

ప్రభువు రాత్రి భోజనము ఆచరణను ఎవరు నడిపిస్తారో వారు ఏమి చెప్తున్నారో మరియు చేస్తున్నారో దానికి సంబంధించి గంభీరమైన ఆలోచనను యివ్వాలి. జాగ్రత్తగా తగిన పాటలను మరియు లేఖనములను ఎన్నుకొనుట మరియు ప్రార్థనలను సమర్పించుట మరియు పరిచర్యకు తగిన ఆలోచనలను చూపుట వలన, యేసు శరీరము మరియు రక్తము మీద సంఘము కేంద్రీకరించుటకు అవి సహాయపడతాయి. యేసు ప్రభువు రాత్రి భోజనమును స్థాపించినప్పుడు యేసు చేసిన వ్యాఖ్యానముల సంగ్రహమును అవి ఆలోచింపచేయాలి. ఆయన దీర్ఘ ఉపన్యాసము చేయలేదు. మనము సిలువ వేయబడిన ప్రభువు మీద సంఘపు ఏకాగ్రతకు సహాయపడునట్లు ఉద్దేశము ఉండాలి, వినేవారి మనస్సు నచ్చజెప్పుటకు దీర్ఘ ప్రసంగాలు చేయకూడదు, ఎక్కువ మంది ప్రభువు రాత్రి భోజనపు అవగాహన కల్గించునట్లు దీర్ఘ వివరణ లేకుండా ఉండాలి. కేంద్రము సమర్పించే దీర్ఘ ప్రసంగము లేదా సంక్షేపము మీద ఉండకూడదు, కాని ఆరాధకులు ప్రభువు రాత్రి భోజనపు అర్థమును అవగాహన చేసుకొనుటకు మరియు దాని ఆత్మీయ విలువను అర్థముచేసుకొనుటకు సహాయపడాలి.

---

ఆదికాండము 22:18; ద్వితీయోపదేశకాండము 21:22, 23: "వ్రేలాడదీయబడినవాడు దేవునికి శాపగ్రస్తుడు"; గలతీయులకు 3:10-16 చూడు.

నిర్గమకాండము 24:5-8: "నిబంధన రక్తము ఇదే"; హెబ్రీయులకు 9:15-18 చూడు.

కీర్తనలు 22:1, 16-18: "వారు నా చేతులను నా పాదములను పొడిచియున్నారు"; యోహాను 19:33-35 చూడు.

కీర్తనలు 34:20: "ఆయన వాని యెముకలన్నిటిని కాపాడును వాటిలో ఒక్కటియైనను విరిగిపోదు"; యోహాను 19:30-37 చూడు.

కీర్తనలు 40:6-8: "నీ చిత్తము నెరవేర్చుట నాకు సంతోషము"; మత్తయి 26:39; హెబ్రీయులకు 10:5-10 చూడు.

కీర్తనలు 69:20, 21: "నాకు దప్పియైనప్పుడు చిరకను త్రాగనిచ్చిరి"; మత్తయి 27:45-

50 చూడు.

యెషయా 53:1-12 (పాపములకొరకు యేసు శ్రమలను గురించిన ప్రవచనాలు).

జెకర్యా 12:10: “తాము పొడిచినవాని తట్టు చూతురు”; యోహాను 19:34-37 చూడు.

జెకర్యా 13:6, 7: “గొఱ్ఱెల కాపరిని కొట్టుదును”; మత్తయి 26:31-56 చూడు.

మత్తయి 20:25-28: “అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెను.”

మత్తయి 26:26-29 (ప్రభువు రాత్రి భోజన స్థాపన).

మత్తయి 27:15-54 (సిలువ దృశ్యం).

మార్కు 10:32-34: “వారు ఆయనను అపహసించి, ఆయనమీద ఉమ్మివేసి, కొరడాలతో ఆయనను కొట్టి చంపెదరు.”

మార్కు 14:22-25 (ప్రభువు రాత్రి భోజన స్థాపన).

మార్కు 15:16-39 (సిలువ దృశ్యం).

లూకా 18:31-33: “వారు ఆయనను చంపుదురు; మూడవ దినమున ఆయన మరల లేచును.”

లూకా 22:17-20 (ప్రభువు రాత్రి భోజన స్థాపన).

లూకా 23:13-49 (సిలువ దృశ్యం).

యోహాను 3:14-17: “ఎత్తబడుట”; చూడు 8:28; 12:32.

యోహాను 10:14-18: “నేను దాని మరల తీసికొనునట్లు నా ప్రాణము పెట్టుచున్నాను.”

యోహాను 12:24-33: “తాను ఏ విధముగా మరణము పొందవలసి యుండెనో సూచించెను.”

యోహను 15:12-14: “తన స్నేహితులకొరకు తన ప్రాణము పెట్టువారికంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు.”

యోహాను 19:1-37 (సిలువ దృశ్యం).

అపొస్తలుల కార్యములు 2:22-41: “దుష్టులచేత సిలువ వేయించి చంపిరి.”

అపొస్తలుల కార్యములు 3:13-21: “మీరు జీవాధిపతిని చంపితిరి.”

అపొస్తలుల కార్యములు 5:30-32: “సంహరించిన యేసును … దేవుడు లేపెను.”

అపొస్తలుల కార్యములు 10:38-43: “ఆయనను వారు మ్రానున వ్రేలాడదీసి చంపిరి.”

అపొస్తలుల కార్యములు 13:26-39: “ఆయనయందు మరణమునకు తగిన హేతువేదియు కనబడక పోయినను ఆయనను చంపిరి.”

అపొస్తలుల కార్యములు 26:19-32: “క్రీస్తు శ్రమపడి.”

రోమీయులకు 3:21-26: “క్రీస్తు యేసు రక్తమునందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణాధారముగా బయలుపరచెను.”

రోమీయులకు 5:6-11: “క్రీస్తు యుక్తకాలమందు భక్తిహీనులకొరకు చనిపోయెను.”

రోమీయులకు 6:1-11: “పాపము విషయమై, ఒక్క మారే చనిపోయెను.”

రోమీయులకు 8:31, 32: “మన అందరికొరకు ఆయనను అప్పగించెను.”

1 కొరింథీయులకు 1:18-24: “సిలువ … రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి.”

1 కొరింథీయులకు 2:1-5: “సిలువవేయబడిన యేసు క్రీస్తును తప్ప, మరిదేనిని మీ మధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని.”

1 కొరింథీయులకు 10:16-22 (ప్రభువు బల్ల దెయ్యముల బల్ల కాదు).

1 కొరింథీయులకు 11:17-34 (ప్రభువు రాత్రి భోజన స్థాపన).

1 కొరింథీయులకు 15:1-6: “లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను.”

2 కొరింథీయులకు 5:14-21: “అందరి కొరకు ఒకరు మృతిపొందెను.”

గలతీయులకు 1:3-5: "మన పాపముల నిమిత్తము తన్నుతాను అప్పగించుకొనెను."
గలతీయులకు 2:20; 6:14, 15: "నేను ... అతిశయింతును ... మన ప్రభువైన యేసు క్రీస్తు సిలువయందు."
ఎఫెసీయులకు 2:11-18: "క్రీస్తు రక్తమువలన సమీపస్థులైయున్నారు."
ఫిలిప్పీయులకు 2:5-11: "మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై."
కొలొస్సయులకు 1:15-23: "ఆయన సిలువ రక్తముచేత సంధిచేసి."
1 థెస్సలొనీకయులకు 4:14-18: "యేసు మృతిపొంది తిరిగి లేచెనని మేము నమ్ముచున్నాము."
1 థెస్సలొనీకయులకు 5:4-11: "ఆయన మనకొరకు మృతిపొందెను."
1 తిమోతి 2:3-8: "ఈయన అందరికొరకు విమోచన క్రయధనముగా తన్నుతానే సమర్పించుకొనెను."
తీతు 2:11-14: "తనను తానే మనకొరకు అర్పించుకొనిన, యేసు క్రీస్తు."
హెబ్రీయులకు 2:9-18: "యేసు మరణము పొందినందున, మహిమా ప్రభావములతో కిరీటము ధరించినవానిగా ఆయనను చూచుచున్నాము."
హెబ్రీయులకు 5:7-9: "మహా రోదనముతోను కన్నీళ్లతోను, తన్ను మరణమునుండి రక్షింపగలవానికి ప్రార్థనలను యాచనలను అర్పించెను"; చూడు మత్తయి 26:31-46.
హెబ్రీయులకు 9:11-14: "తన స్వరక్తముతో ... పరిశుద్ధ స్థలములో ప్రవేశించెను."
హెబ్రీయులకు 9:22-28: "తన్నుతానే బలిగా అర్పించుకొనుటవలన పాప నివారణ చేయుటకై యొక్కసారే ప్రత్యక్షపరచబడెను."
హెబ్రీయులకు 10:5-23: "యేసు రక్తము ద్వార ప్రవేశించు. ..."
హెబ్రీయులకు 12:1-4: "(ఆయన) సిలువను సహించెను."
హెబ్రీయులకు 13:10-15: "యేసు కూడ తన స్వరక్తము చేత ... గవిని వెలుపట శ్రమపొందెను."
హెబ్రీయులకు 13:20, 21: "నిత్యమైన నిబంధన సంబంధమగు రక్తమునుబట్టి."
1 పేతురు 1:17-23: "అమూల్యమైన ... క్రీస్తు రక్తముచేత, విమోచింపబడితిరి."
1 పేతురు 2:4-12: "మనుష్యులచేత విసర్జింపబడినను, ... సజీవమునైన రాయియగు ప్రభువునొద్దకు వచ్చినవారై."
1 పేతురు 2:21-25: "ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను."
1 పేతురు 3:13-22: "క్రీస్తు ... పాపముల కొరకు చనిపోయాడు."
1 యోహాను 3:16: "ఆయన మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను"; 4:9-11 చూడు.
1 యోహాను 5:4-9: "నీళ్ల ద్వారాను రక్తము ద్వారాను వచ్చినవాడు, యేసు క్రీస్తే."
ప్రకటన 1:4, 5: "మనలను ప్రేమించుచు తన రక్తమువలన మన పాపములనుండి మనలను విడిపించినవానికి."
ప్రకటన 5:9-14: "నీ రక్తమిచ్చి దేవునికి కొని."
ప్రకటన 7:9-17: "గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపు చేసికొనిరి."
ప్రకటన 12:7-11: "గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టి ... వానిని జయించియున్నారు."
ప్రకటన 19:11-16: "రక్తములో ముంచబడిన వస్త్రము ఆయన ధరించుకొనియుండెను."